బలగం BALAGAM TV
BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com
హైదరాబాద్ బుధవారం 19 మార్చి 2025 | www.balagamtv.com | పేజీలు 4

# అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

దేశ రాజధాని న్యూఢిల్లీ మరోసారి అత్యంత కాలుష్య నగరంగా నిలిచింది. అధిక కాలుష్య నగరాల్లో దక్షిణాది నగరాలైన బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ కూడా ఉన్నాయి. 2024-25 శీతాకాలంలో ఢిల్లీలో సగటు పీఎం 2.5 స్థాయి క్యూబిక్ మీటర్‌కు 715 మైక్రోగ్రాములుగా రికార్డయింది. ఇతర మెట్రో నగరాలతో పోలిస్తే ఇది చాలా ఎక్కువ. అయితే, ఢిల్లీలో గాలి నాణ్యత గత ఏడాదితో పోలిస్తే మాత్రం మెరుగ్గా ఉంది. గత ఏడాది ఇదే శీతకాలం సమ యంలో పీఎం 2.5 స్థాయి క్యూబిక్ మీటర్‌కు 189 మైక్రోగ్రాములుగా రికార్డయింది. ఢిల్లీ తర్వాత పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా దేశంలో రెండో అత్యంత కాలుష్య నగరంగా నిలిచింది. 2024-25 శీతాకాలంలో పీఎం 2.5 సగటు స్థాయి క్యూబిక్ మీటర్‌కు 65 మైక్రోగ్రాములుగా నమోదైంది. ముంబై, బెంగళూరు, కోల్‌కతాలో కాలుష్యం గత సంవత్సరంతో పోలిస్తే తగ్గిందని సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ నివేదికలో వెల్లడయ్యాయి. చెన్నై, హైదరాబాద్‌లో అలాగే ఉన్నట్లు వెల్లడైంది. హైదరాబాద్‌లో పీఎం 2.5 స్థాయి క్యూబిక్ మీటర్‌కు 52 మైక్రోగ్రాములు, ముంబైలో 50, బెంగళూరులో 37, చెన్నైలో 36 మైక్రోగ్రాములు ఉన్నట్లుగా నివేదిక తెలిపింది.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం



- ఎస్సీ రిజర్వేషన్లను 15 నుంచి 18 శాతానికి పెంచడానికి ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని
- గ్రూపు 1, 2, 3 కేటగిరీల వర్గీకరణ బాధ్యతను కూడా ప్రభుత్వం తీసుకుంటుంది
- 2011 జనాభా లెక్కల ప్రకారం వాటాలు పంచాం
- 2026 లెక్కల తర్వాత దామాషా ప్రకారం పెంచుతాం
- పోరాటంలో అసువులు బాసిన వారికి చేయూత అందిస్తాం
- అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

ఎస్సీ వర్గీకరణ బిల్లును మంగళవారం రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. దీంతో దశాబ్దాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి గొప్ప విజయం లభించింది. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా సోమవారం శాసన సభలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు సంబంధించి బిల్లును ప్రవేశపెట్టింది. వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం బిల్లుపై చర్చను ప్రారంభిస్తూ బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ఆమోదం పొందడమనేది కాంగ్రెస్ ప్రభుత్వ దార్శనికతకు నిదర్శనమని చెప్పారు. రాజకీయాలకతీతంగా అన్ని పార్టీలు దీనికి మద్దతివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ బిల్లుపై జరిగిన చర్చలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నుంచి వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎంఐఎం సభ్యులు మాజిద్ హుస్సేన్, సీపీఐ పక్ష నేత కూనంనేని సాంబశివరావు, బీజేపీ నుంచి పాయల్ శంకర్‌తో పాటు శాసన సభ్యులు కడియం శ్రీహరి, కందుల సామేల్, కె.సత్యనారాయణ, మాణిక్‌రావు, కోట లక్ష్మీకాంతరావు, వివేక్ వెంకటస్వామి, కాలే యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

షెడ్యూల్డు కులాల రిజర్వేషన్లను 15 నుంచి 18 శాతానికి పెంచాలన్న ప్రతిపాదనపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. రిజర్వేషన్లను పెంచడానికి సహేతుకమైన విధానం పాటించాల్సి ఉన్నందున 2026 జనాభా లెక్కలు పూర్తయిన తర్వాత ఆ జనాభా నిష్పత్తి మేరకు ఎస్సీ రిజర్వేషన్లను 15 నుంచి 18 శాతానికి పెంచడానికి ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని చెప్పారు. మంత్రి దామోదర రాజనర్సింహ శాసనసభలో ప్రవేశపెట్టిన 'షెడ్యూల్డు కులాల రేషనలైజేషన్ ఆఫ్ రిజర్వేషన్' బిల్లుపై ముఖ్యమంత్రి మాట్లాడారు. రిజర్వేషన్లను పెంచడంతో పాటు దామాషా ప్రకారం గ్రూపు 1, 2, 3 కేటగిరీల వర్గీకరణ బాధ్యతను కూడా ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు.


"ప్రస్తుత రిజర్వేషన్లను పెంచాలంటే సహేతుకమైన విధానం పాటించాల్సి ఉంటుంది. 2011 జనాభా లెక్కలు మాత్రమే అధికారికంగా అందుబాటులో ఉన్నాయి. చట్టపరంగా ఎలాంటి చిక్కులు ఎదురుకాకుండా రిజర్వేషన్లు పెంచాలంటే కేంద్ర ప్రభుత్వం కనుక 2026 జనాభా లెక్కలు చేపడితే ఆ జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడానికి వీలవుతుంది" అని వివరించారు. షెడ్యూల్డు కులాలకు మరింత ప్రయోజనం చేకూర్చే విషయంలో ప్రభుత్వం పారదర్శకమైన కార్యాచరణ చేపడుతుందని, ఇలాంటి విషయాల్లో భేషజాలు లేకుండా అందరినీ సంప్రదించి వారి అభిప్రాయాల మేరకు ముందుకు వెళతామని వివరించారు. షెడ్యూల్డు ఉప కులాల వర్గీకరణ బిల్లు కోసం ప్రభుత్వం చేపట్టిన ప్రక్రియకు శాసనసభ పార్టీలు రాజకీయాలకు అతీతంగా పూర్తి స్థాయిలో మద్దతు పలికినందుకు సభ్యులందరికీ ముఖ్యమంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వర్గీకరణ సమస్యకు శాసనసభ శాశ్వతమైన పరిష్కారం చూపించడం ఒక చారిత్రాత్మకమైన సందర్భంగా అభివర్ణించారు.

వర్గీకరణ పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళు లర్పించారు. కృష్ణమాదిగతో పాటు చాలా మంది 30, 35 ఏండ్లపాటు జరిగిన వర్గీకరణ పోరాటంలో ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధాన్యత ఇవ్వడం, ఆ కుటుంబాల్లో విద్యావంతులుంటే రాజీవ్ యువ వికాసం పథకం కింద చేయూతనందిస్తామని ముఖ్యమంత్రి గహామీ ఇచ్చారు.ఎస్సీల్లో రేషనలైజేషన్ ఆఫ్ రిజర్వేషన్ జరగాలని 2004 లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్న కాలంలో శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించడం, ఆ తర్వాత జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ నియామకం, ఆ కమిషన్ నివేదిక, తదుపరి అంశం సుప్రీంకోర్టుకు చేరడం వంటి ఎస్సీ వర్గీకరణ అంశంలో చోటుచేసుకున్న సంఘటనల పరిణామ క్రమాన్ని ముఖ్యమంత్రి గారు వివరించారు.

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి దామోదర రాజనర్సింహ గారి నేతృత్వంలో ఎస్సీ శాసనసభ్యులందరూ ఒక కమిటీగా ఢిల్లీ వెళ్లి ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తమ వాదనను బలంగా వినిపించడం, సుప్రీంకోర్టు తీర్పు వెలువడటం, ఆ వెంటనే వంద శాతం అమలు చేస్తామంటూ శాసనసభలో ప్రకటన చేసిన పరిణామాలను వివరించారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి నేతృత్వంలో దామోదర రాజనర్సింహ గారు, శ్రీధర్ బాబు గారు, పొన్నం ప్రభాకర్ గారు, ధనసరి అనసూయ సీతక్క గారు, లోక్ సభ సభ్యుడు డాక్టర్ మల్లు రవి గారితో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు, ఆ ఉపసంఘం సూచన మేరకు జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో మిగితా 2వ పేజీలో

# మహా కుంభమేళా విజయవంతం
# భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనం

- ప్రధాని మోడీ



**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

మహా కుంభమేళా విజయం భిన్నత్వంలో ఏకత్వానికి ఓ నిదర్శనమని ప్రధాని మోడీ అన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా లోక్‌సభలో ప్రసంగించిన ప్రధాని మోడీ,యావత్ ప్రపంచం భారత్ శక్తి సామర్థ్యాలను మహాకుంభమేళా రూపంలో చూసిందన్నారు. భారత్ శక్తి సామర్థ్యంపై ప్రశ్నలు లేవనెత్తేవారికి మహాకుంభమేళా గట్టి సమాధానం ఇచ్చిందని ప్రధాని మోడీ తెలిపారు. కుంభమేళా విజయవంతం కావడానికి సమిష్టి కృషి కారణమని అన్నారు. ఈ విజయం కోసం కృషి చేసిన కర్మయోగులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

కుంభమేళా ద్వారా భారత వైభవాన్ని యావత్ ప్రపంచం వీక్షించిందని అన్నారు. ప్రయాగరాజ్‌లో కుంభమేళా విజయవంతంగా నిర్వహించడం సమిష్టి కృషికి అసలైన ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. "కుంభమేళా విజయవంతం చేసేందుకు ఎందరో తమ వంతు పాత్ర పోషించారు. ఆ కర్మ యోగులందరికీ నా ధన్యవాదాలు" అని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ఆలవాలమైన భారత సంస్కృతి కుంభమేళాలో ఆవిష్కృతమైందని ప్రధాని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా చెలరేగుతున్న యుద్ధాల కారణంగా దేశాల మధ్య ఎడం పెరుగుతున్న నేపథ్యంలో భారత దేశం.. భిన్నత్వంలో ఏకత్వమే తన ప్రత్యేకత అని కుంభమేళాతో గొప్పగా చాటుకుందని పేర్కొన్నారు. మహా కుంభమేళాలో యువతరం పెద్ద ఎత్తున పాల్గొనడంపై కూడా ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. సంప్రదాయాలను ఆధ్యాత్మికతను యువత సగర్వంగా అందిపుచ్చుకున్నదని వ్యాఖ్యానించారు

ప్రధానమంత్రి మోదీ మహా కుంభ్‌ను భారతదేశ చరిత్రలోని మైలురాయితో పోల్చారు. ఇటువంటివి రాబోయే తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. మహా కుంభ్ పై ప్రశ్నలు లేవనెత్తే వారికి విజయవంతమైన ఈ మహా కుంభ్ తగిన సమాధానం అని ప్రధాని మోదీ అన్నారు. మహా కుంభమేళాలో చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ పాల్గొన్నారని అన్నారు. ఈ మహాకుంభమేళాలో ఐక్యత అనేది ఒక ముఖ్యమైన ఘట్టమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కుంభమేళా కారణంగా యువత సంప్రదాయం, సంస్కృతిని అలవర్చుకుంటున్నారని అన్నారు. గత ఏడాది అయోధ్యలో జరిగిన రామమందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో రాబోయే వెయ్యి సంవత్సరాలకు దేశం ఎలా సిద్ధమవుతుందో మనమందరం గ్రహించాం. ఇప్పుడు ఒక సంవత్సరం తరువాత నిర్వహించిన ఈ మహా కుంభమేళా మనందరి ఆలోచనలను మరింత బలోపేతం చేసింది. దేశంలోని ఈ సామూహిక చైతన్యం దేశానికున్న బలాన్ని ప్రతిబింబిస్తుంది. భక్తి ఉద్యమ సమయంలో దేశంలోని ప్రతి మూలలోనూ ఆధ్యాత్మిక స్పృహ ఉద్భవించిందని అన్నారు. శతాబ్దం క్రితం చికాగోలో స్వామి వివేకానంద చేసిన ప్రసంగం భారతదేశ ఆధ్యాత్మిక చైతన్యాన్ని ప్రపంచానికి చాటిందని, ఇది భారతీయుల ఆత్మగౌరవాన్ని మేల్కొల్పిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# 18 మందితో యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు

- మంత్రి కొండా సురేఖ
- యాదగిరిగుట్ట ఆలయ ధర్మకర్తల మండలి (బోర్డు) ఏర్పాటుకు శాసన సభ ఆమోదం



**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

యాదగిరిగుట్ట ఆలయ ధర్మకర్తల మండలి (బోర్డు) ఏర్పాటు ప్రతిపాదనను శాసనసభ ఆమోదించింది. ఈ బిల్లులు దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ మంగళవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. దీనిపై కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, ఎమ్ఐఎమ్, సీపీఐ పార్టీల సభ్యులు మాట్లాడి, పలు సూచనలు చేశారు. బోర్డులో ఎస్టీ ప్రతినిధిని కూడా సభ్యుడిగా చేర్చాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే టీ హరీశ్‌రావు సూచించారు. యాదగిరిగుట్ట ఆలయ నిర్మాణం మాజీ సీఎం కేసీఆర్ హయాంలోనే జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ మాట్లాడుతూ గుట్ట నిర్మాణ క్రెడిట్ కేసీఆర్‌కే దక్కుతుందనీ, దీనిలో ఎలాంటి రాజకీయాలకు తావులేదని అన్నారు. మరో కాంగ్రెస్ సభ్యులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వైటీడీ పరిధిలో వైదిక్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇతర పార్టీలకు చెందిన సభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలోని పురాతన దేవాలయాలను అభివృద్ధి చేయాలని కోరారు. బిల్లుకు మద్దతు తెలుపుతున్నట్టు ప్రకటించారు. అనంతరం మంత్రి కొండా సురేఖ సభ్యుల ప్రశ్నలకు సమాధానం చెప్పారు.

యాదగిరిగుట్ట దేవస్థానానికి ఆలయ పాలక మండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. 18 మంది సభ్యులతో యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు ఉంటుందని, వీరి పదవీ కాలం రెండు సంవత్సరాలుగా పేర్కొన్నారు. కాగా బోర్డు చైర్మెన్ కు, సభ్యులకు ఎలాంటి జీతభత్యాలు ఉండవని, డీఏలు మాత్రం ఉంటాయని అన్నారు. ఆలయ ఈఓగా ఐఏఎస్ అధికారి ఉంటారని వెల్లడించారు బోర్డు బడ్జెట్ ప్రభుత్వ అధీనంలోనే ఉంటుందని.. బోర్డు ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలో విద్యాసంస్థలను, ఆధ్యాతిక పాఠశాలలను నెలకొల్పి, నిర్వహించవచ్చునని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో రాష్ట్రం లోని దేవాలయాలకు భక్తుల తాకిడి పెరిగిందన్నారు. గతంలో యాదగిరిగుట్టలో సాధారణ భక్తులకు సరైన సదుపాయాలు లేవని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కోట్లు ఖర్చు చేసి వసతులు ఏర్పాటు చేసిం పాలకమండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచన చేసిందన్నారు. పాలకమండలి అన్న ర్యంలో యాదగిరిగుట్టను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. తెలంగాణలో రూ.100. కోట్ల ఆదాయం వచ్చే ఆలయాలన్నీ దేవాలయాల ఆధ్వర్యంలోనే పనిచేస్తాయని తెలిపారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి కూడా బోర్డు ఏర్పాటును పరిశీలిస్తామని చెప్పారు. అనంతరం శాసనసభ ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించినట్టు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రకటించారు.

# గాజాపై ఇజ్రాయెల్ దాడి ..

- 130 మందికిపైగా మృతి



**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

ఇజ్రాయెల్ -హమాస్‌ల మధ్య మరోసారి ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. గాజాపై టెల్‌అవీవ్ వైమానిక దాడులతో విరుచుకుపడింది. ఇందులో 130 మందికి పైగా మృతి చెందినట్లు సమాచారం. కాల్పుల విరమణ చర్చలు నిలిచిపోయిన నేపథ్యంలో గాజాలోని హమాస్ లక్ష్యంగా ఐడీఎఫ్, ఐఎస్ఏ దాడులు చేస్తోందని ఇజ్రాయెల్ తెలిపింది. కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగించుటకు హమాస్ అంగీకరించని కారణంగా ఈ దాడులకు ఆదేశించినట్లు ఎక్స్ వేదికగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు పేర్కొన్నారు. ఇజ్రాయెల్ - హమాస్ మధ్య ఇటీవల తొలిదశ కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తమ చెరలో ఉన్న 30 మందికిపైగా బందీలను మిలిటెంట్ సంస్థ విడుదల చేయగా, ప్రతిగా 2వేల మంది పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయెల్ విడుదల చేసింది.

ఈ నేపథ్యంలోనే రెండో దశ కాల్పుల విరమణ ఒప్పందంపై చర్చలు జరగాల్సి ఉంది. అయితే, ఆ చర్చలు జరగలేదు. తొలి దశ ఒప్పందాన్ని ఏప్రిల్ 20 వరకు కొనసాగించాలని అమెరికా ప్రత్యేక రాయబారి ప్రతిపాదించగా, టెల్ అవీవ్ అంగీకరించింది. కానీ హమాస్ నిరాకరించింది. దీంతో హమాస్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ఇజ్రాయెల్ చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో ముందుగా గాజాకు వెళ్లే మానవతా సాయాన్ని అడ్డుకోవడంతో పాటు విద్యుత్ సరఫరా నిలిపివేసింది. తాజాగా వైమానిక దాడి చేసింది.

ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇప్పటివరకూ కనీసం 330 మంది మృతిచెందినట్లు గాజా సివిల్ డిఫెన్స్ ఏజెన్సీ వెల్లడించింది. మృతుల్లో మహిళలు, చిన్నారులే అత్యధికంగా ఉన్నట్లు పేర్కొంది. మరో 150 మందికిపైగా గాయపడినట్లు వెల్లడించింది. జనవరి 19వ తేదీన కుదిరిన కాల్పుల విమరణ ఒప్పందం తర్వాత గాజాలో జరిగిన అతిపెద్ద వైమానిక దాడి ఇదే. గాజా కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగించేందుకు జరిగిన చర్చలు విఫలం అయ్యాయి. దీంతో ఇజ్రాయెల్ దళాలు వైమానిక దాడులకు దిగాయి. సుమారు 20 ఇజ్రాయెలీ యుద్ధ విమానాలు ఈ అటాక్‌లో పాల్గొన్నాయి. గాజా సిటీ, రఫా, ఖాన్ యూనిస్ ప్రాంతాల్లోని హమాస్ కేంద్రాలను ఆ దాడి ద్వారా టార్గెట్ చేశారు.

# రేపు దేశవ్యాప్త సమ్మెకు
## కార్మిక సంఘాల పిలుపు

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

ప్రైవేటీకరణను నిలిపివేయడంతో పాటు పలు డిమాండ్లతో మే 20వ తేదీన దేశవ్యాప్త సమ్మెకు వివిధ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర రంగాల సమాఖ్యలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో కార్మిక జాతీయ సమావేశం జరిగింది. దేశవ్యాప్త సమ్మెపై రెండు నెలల పాటు ప్రచారం నిర్వహించాలని కార్మిక సంఘాలు నిర్ణయించాయి. లేబర్ కోడ్ రద్దు చేయడం, ఇండియన్ లేబర్ ప్రైవేటీకరణను నిలిపివేయడం, ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ ద్వారా క్రమం తప్పకుండా సంప్రదింపులు జరపడం, నెలవారీ కనీస వేతనం రూ. 26,000, ఉద్యోగుల పెన్షన్ పథకం కింద నెలవారీ పెన్షన్ రూ. 9,000 అందించడం సహా పలు డిమాండ్లు ఉన్నాయి. కంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే విరాళాలతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి, దాని ద్వారా ఏ పథకం కిందకు రానివారికి నెలకు రూ. 6,000 ఇవ్వాలని కూడా యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. రెండు నెలల తర్వాత నిర్వహించే సమ్మె, భవిష్యత్తులో కార్మికులు, రైతుల దేశవ్యాప్త నిర్ణయాత్మక పోరాటాలకు నాంది పలుకుతుందని కార్మిక సంఘాలు ఒక ప్రకటనలో తెలిపాయి.




# అసెంబ్లీ ముట్టడికి బీజేవైఎం యత్నం

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

400 ఎకరాల సెంట్రల్ యూనివర్శిటీ భూమిని ప్రభుత్వం వేలం వేయడాన్ని నిరసిస్తూ బీజేవైఎం కార్యకర్తలు అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. అయితే వీరికి మహేశ్వర్ రెడ్డి మద్దతు ప్రకటించి వారితో పాటు నిరసనకు దిగారు. దాంతో మహేశ్వర్ రెడ్డిని పలువురు బీజేవైఎం కార్యకర్తల్ని అరెస్ట్ చేశారు. మహేశ్వర్ రెడ్డిని బోయినపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఆపై మహేశ్వర్ రెడ్డిని అసెంబ్లీకి పోలీస్ వాహనంలో తీసుకొచ్చారు. పోలీస్ వాహనం దిగకుండా మహేశ్వర్ రెడ్డి నిరసన వ్యక్తం చేశారు. రెండు గంటల పాటు పోలీస్ వాహనంలో ఎందుకు తిప్పారో చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీకి వెళ్తున్న సమయంలో ఎలా అరెస్ట్ చేస్తారని ప్రశ్నించారు. అరెస్ట్ చేసిన బీజేవైఎం కార్యకర్తల్ని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# కృష్ణా ప్రాజెక్టులపై కౌంటర్ దాఖలు చేయండి

- సుప్రీంకోర్టు



**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

కృష్ణా ప్రాజెక్టు లపై దేశ సర్వోన్నత న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలిచ్చింది. కృష్ణానదీ పరివాహక ప్రాజెక్టుపై సుప్రీం కోర్టులో మం గళవారం విచారణ జరిగింది. ప్రాజెక్టులన్నీ కేఆర్ఎంబీకి అప్పగించాలంటూ 2021 జులై 15న కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్ను సవాల్ చేస్తూ తెలంగాణ వేసిన పిటిషన్ ను ధర్మా సనం విచారణ చేసింది. అంతకు ముందు కృష్ణా నది ప్రాజెక్టుల నుంచి అనధికారికంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ నీటినివాడు కుంటున్న దని, అందుకు అనుగుణంగా తెలంగాణ జారీ చేసిన జీఓ రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ కూడా పిటిషన్ దాఖలు చేసింది. ఈ రెండు పిటిషన్ల ను కలిపి సుప్రీం ధర్మాసనం విచారణ చేపట్టిం ది. అయితే... కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీ కి అప్పగిస్తూ కేంద్రం నోటిఫికేషన్ పై స్టే ఇవ్వాల ని తెలంగాణ మరో పిటిషన్ దాఖలు చేసింది. స్టే ఇవ్వాలని తెలంగాణ దాఖలు చేసిన రిట్ పిటిషన్ పై రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆంధ్రప్రదేశ్ కేంద్ర ప్రభుత్వానికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. ఇరు ప్రభుత్వాలు కౌంటర్ దాఖలు చేసిన వారం. రోజుల్లో రిజాయిండర్ ఫైల్ చేయాలని జస్టిస్ అభయ్ ఒకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాన నం ఆదేశాలు జారీ చేసింది..

# ప్రశ్నోత్తరాలు రద్దు చేయడమేంటి..?

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు



**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

శాసనసభలో ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. అందుకే ఈరోజు కీలకమైన ప్రశ్నోత్తరాలు ఉన్నాయని సమాధానం చెప్పలేక రద్దు చేసుకుంది. దీని పైన స్పీకర్‌కు, కార్యదర్శికి అభ్యంతరం చెప్పామని హరీశ్‌రావు తెలిపారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో హరీశ్‌రావు చిట్ చాట్ చేశారు. ఈ ప్రభుత్వం హెచ్ఎండీఏ భూములు తాకట్టు పెట్టి 20 వేల కోట్లు అప్పు తెస్తున్నారు. టీజీఐఐసీ 10 వేల కోట్లు, హెచ్ఎండీఏ ఆస్తులు కుదబెట్టి 20 వేల కోట్లు, హెచ్ఎండబ్ల్యూఎస్ 10 వేల కోట్లు, జీహెచ్ఎంసీ ఆస్తులను తాకట్టు పెట్టి 10 వేల కోట్లు అప్పులు తెచ్చేందుకు సిద్ధమైంది. మొత్తం 50 వేల కోట్లను అప్పు చేస్తుంది. మా ప్రశ్నలపై సమాధానం చెప్పలేక మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుంది. సభ్యుల హక్కులను స్పీకర్ కాపాడాలి. జీవోలను వెబ్‌సైట్‌లో పెట్టడం లేదు అని హరీశ్‌రావు తెలిపారు.

ఆంధ్ర జలదోపిడి కారణంగా మహబూబ్ నగర్, నల్లగొండలో పంటలు ఎండిపోతున్నాయి. రైతు భరోసా వానకాలం వేశారా లేదా అని ప్రశ్న వేస్తే దానిని రద్దు చేశారు. కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటు చేయకపోవడం వల్ల తక్కువ ధరకు రైతులు పంటలు అమ్ముకొని నష్టపోయారు. మా హయంలో 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. ప్రస్తుత ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మాత్రమే కొనుగోలు చేసింది. మేము 54 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వరి ధాన్యం కూడా కొనుగోలు చేస్తాం అన్నారు. కొన్నది 24 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే. ధాన్యం కొనుగోళ్లలో ఈ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది అని హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. యాసంగి రైతు భరోసా ఇంతవరకు ఇవ్వలేదు. వరంగల్ జిల్లాలో దేవాదుల కింద పంటలు ఎండిపోతున్నాయి. మల్లన్న సాగర్, దుబ్బాకలో పంటలు ఎండిపోతున్నాయి. వీటి పైన మేము ప్రశ్నలు వేస్తే ఈరోజు ప్రశ్నోత్తరాలు రద్దు చేశారు. రైతు రుణమాఫీ కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. రుణమాఫీ పూర్తయిందని ముఖ్యమంత్రి, మంత్రులు పదే పదే చెబుతున్నారు, కానీ ఇంకా 50 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదు. నిజామాబాద్ జిల్లాలో రుణమాఫీ పరిస్థితి మరింత దారుణంగా ఉంది. నా నియోజకవర్గంలో రైతు భరోసా క్రింద రైతులకు 39 కోట్లు మాత్రమే వేశారు. ఇంకా 37 కోట్లు రావాల్సింది. కాంగ్రెస్ ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక హడావిడిగా ప్రశ్నోత్తరాలను ఎత్తివేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానాలు ఇవ్వడానికి భయపడుతుంది. సభ్యులకు తెలియకుండా ప్రశ్నోత్తరాల్లో ప్రశ్నలు మారుతున్నాయని హరీశ్‌రావు తెలిపారు.

నిన్న రెండు ముఖ్యమైన ప్రశ్నలు ఉండేవి. హెచ్ఎండీఏ భూములు తాకట్టు మిగితా 2వ పేజీలో

# నేడు తెలంగాణ బడ్జెట్



- ముహూర్తం ఉదయం 11.02 గంటలు
- శాసనసభలో ప్రవేశపెట్టనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్ర బడ్జెట్ కు సమయం ఆసన్నమైంది. నేడు ఉదయం 11.14 గంటలకు అసెంబ్లీలో 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. డిప్యూటీ సీఎం ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క.. మండలిలో మంత్రి శ్రీధర్ బాబు బడ్జెట్ ను ప్రవేశ పెట్టమన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌ను రూపొందించేందుకు మంత్రివర్గ సమావేశం ఉదయం 9.30 గంటలకు అసెంబ్లీ కమిటీ హాల్లో జరగనుంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించబడుతుంది. బడ్జెట్ ప్రతిపాదనలపై మంత్రివర్గ సభ్యులు చర్చించి, ఆమోదం తెలుపనున్నారు.

2024-25లో రూ. 2.91 లక్షల కోట్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అనుకు స్వంత మేర ఆదాయం రాకపోవడంతో వచ్చే ఏడాదికి సంబంధించి అంచనా లపై తర్జనభర్జన పడుతున్నది. మొదటి ఏడాదిలోనే వివిధ రూపాల్లో రావాల్సిన ని రాష్ట్ర ఆదాయం ఖజనకు చేరకపోవడంతో ఈసారి బడ్జెట్ ఎంత ఉంటుంది? ఎక్కడేక్కడ కేటాయింపులు పెంచాలికి రాబడు లకు ఉన్న అవకాశాలు ఏమిటనే దానిపై దృష్టి సారించిన ఆర్థిక శాఖల మేరకు బడ్జెటు రూపకల్పన చేసింది. కాంగ్రెస్, సర్కార్ కు ఇది రెండో బడ్జెట్ కావడంతో ఏ స్థాయిలో బడ్జెట్ ఉంటుందోననే చర్చ జరుగుతున్నది. 3024-25లోరూ 291 లక్షల కోట్ల బడ్జెట్ను పెట్టగా ఈసారి రూ.3 లక్షల కోట్ల పైనే అందరాలు ఉన్న ట్లు తెలుస్తోంది. మరోవైపు అధనంగా రూ. 10వేల కోట్లు పెరిగి చాన్స్ ఉన్నట్లు సమాచారం. కేవలం పన్నుల వాటా, కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులు, ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు తప్ప వేరే సద్దు బాటులేదు కేంద్రంకూడా ఈసారి బడ్జెట్ ను గీతం కంటే రూ. 25 లక్షల కోట మాత్రమే పించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర బడ్జెట్ ఎంత ఉంటుందా?" అనే ఆసక్తి నెల కొన్నది మరోవైపు ఏ శాలకు కోటా కటాయిస్తారు. ఎలాంటి నిర్ణయాలు తీసు కుంటారు ఆరు గ్యారంటీల్లో పవమానికి ఎన్నికోట్లు కేటాయిస్తారోనని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్ర భుత్వ ఉద్యోగులు, రాష్ట్రంలోని ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం కీలక ప్రకటనలు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.



## గురుకులాలను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నది

**-కాంగ్రెస్ ప్రభుత్వంలో అధ్వాన్నంగా వసతి గృహాలు**

**- బోనాల గురుకుల విద్యార్థిని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు**

**బలగం టీవీ , సిరిసిల్ల**

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గురుకుల విద్యాలయాలు అద్వాన్నంగా తయారయ్యాయని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జింధం చక్రపాణి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బొల్లి రామ్మోహన్ అన్నారు . మంగళవారం జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బోనాల గురుకుల పాఠశాల విద్యార్థిని బీ ఆర్ ఎస్ నాయకులు పరామర్శించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యార్థులు ఎవరెస్టును అధిరోహించారని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గురుకులాలను నిర్వీర్యం చేస్తున్నదని అన్నారు.ప్రస్తుతం హాస్టల్లో చదువుకునేందుకే భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బోనాల గురుకుల పాఠశాలలో విద్యార్థి పై కుక్కలు దాడు చేయడం చాలా బాధాకరమైన విషయం అని,హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యం విద్యార్థికి ప్రాణ సంకటంగా మారిందని అన్నారు. నిర్లక్ష్య ంగా వ్యవహరించిన సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థి కుటుంబానికి కేటీఆర్ అండగా ఉంటారనీ భరోసానిచ్చారు. మెరుగైన వైద్యం అవసరం ఉంటే హైదరాబాద్ కు తరలించి వైద్య చికిత్స అందిస్తామని తెలిపారు. జిల్లాలోని విద్యార్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. వీరి వెంట టిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీష్, జిల్లా ఇన్చార్జి మానాల అరుణ్, చోటు, తదితర నాయకులు ఉన్నారు.

## విద్యార్థిని ఫోన్‌లో పరామర్శించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**బలగం టీవీ, సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని చిన్నబోనాల సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని గొట్టేముక్కల సువర్ణ పై సోమవారం వీధి కుక్క దాడి చేసి గాయపరచగా విద్యాలయం సిబ్బంది ఆ విద్యార్థినిని సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. విద్యార్థిని కుక్క కాటుకు గురైన విషయం తెలుసుకున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫోన్లో విద్యార్థిని పరామర్శించి, విద్యార్థిని, వారి తల్లి దండ్రులకు ధైర్యం చెప్పారు. ఇక్కడ స్వేరోస్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మారుపాక రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీకాంత్, పీ పీ ఎల్ కమిటీ బోనాల రవి ఉన్నారు.

## ప్రశ్నోత్తరాలు రద్దు చేయడమేంటి..?

(మొదటి పేజీ తరువాయి)

పెట్టి అప్పు తెచ్చిన విషయం. జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్ నుంచీ అప్పులు తెచ్చిన విషయం. ఇవి ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారుతాయని మంగళవారం ప్రశ్నోత్తరాలను రద్దు చేశారు. ఎంఐఎం వారి ప్రశ్న కూడా ఒకటి ఉండేది. మా మూడవ ప్రశ్న “యాసంగి పంటలు ఎండిపోతున్నాయి” అనే అంశంపై మా కేటీఆర్ ప్రశ్న ఉండేది. శాసన సభ వ్యవహారల మంత్రిని అడుగుతున్నా, ప్రశ్నోత్తరాలను ఎందుకు రద్దు చేశారు? ప్రభుత్వం మా ప్రశ్నలకు సమాధానం చెప్పలేక హడావిడిగా ప్రశ్నోత్తరాలను రద్దు చేసింది. స్పీకర్‌తో నిన్ననే ఫోన్‌లో మాట్లాడాను. హడావుడిగా చేసి క్వశ్చన్ అవర్ లేకుండా చేశారు. ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఇలా రద్దు చేయడం ఏంటి? క్వశ్చన్ అవర్ మ్యాండేటరీ. జీరో అవర్ పెట్టకపోయినా, కనీసం క్వశ్చన్ అవర్ పెట్టాల్సిందే అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## 21 నుంచి పది పరీక్షలు

**బలగం టీవి, హైదరాబాద్**

రాష్ట్రంలో పదవ తరగతి వార్షిక పరీక్షలు ఈ నెల 21 నుంచి ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 4 వరకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు టెన్త్ పరీక్షలు జరుగుతాయి. పరీక్ష ప్రారంభ సమయానికి మరో 5 నిమిషాలు అదనంగా అంటే ఉదయం 9.35 గంటల వరకు విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని ప్రభుత్వ పరీక్షల విభాగం నిర్ణయించింది. ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 5,09,403 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండగా, వారిలో 2,58,895 బాలురు, 2,50,508 బాలికలు ఉన్నారు. పదవ తరగతి పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,650 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ పరీక్షల కోసం 2650 మంది ఛీఫ్ సూపరిడెంటెండెంట్లు, 2650 డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, 28,100 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ.కృష్ణారావు తెలిపారు. విద్యార్థుల కోసం 040 23230942 ఫోన్ నెంబర్‌తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ట్రాఫిక్ ఇబ్బందుల నేపథ్యంలో విద్యార్థులు ఉదయం 8.30 గంటల వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్షల ప్రారంభానికి ఒకటి రెండు రోజుల ముందు పరీక్షా కేంద్రాలను సందర్శించాలని తెలిపారు.

**యుద్ధ ప్రాతిపదికన**

# ప్రత్యామ్నాయ నీటి సరఫరా పనులు చేపట్టాలి

**-త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు..**

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝు**

**బలగం టీవీ ,రాజన్న సిరిసిల్ల**



వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడ త్రాగునీటి ఇబ్బందులు రాకుండా పకడ్బంది చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝ త్రాగు నీటి సరఫరా, సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ జిల్లాలో తక్కువగా త్రాగునీరు అందుతున్న గ్రామాలు, భూగర్భ జలాలు తగ్గడం వల్ల అధికంగా పైప్ లైన్ నీటి పై ఆధార పడటం వంటి పలు కారణాలవల్ల నీటి ఇబ్బందులు వచ్చే ఆస్కారం ఉన్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన ముందు జాగ్రత్త చర్యలను పకడ్బందీగా చేపట్టాలని, గ్రామాలలో వెంటనే చేపట్టాల్సిన చర్యల ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. సిరిసిల్ల జిల్లాకు సంబంధించి మిడ్ మానేర్, అప్పర్ మానేర్ నుంచి త్రాగు నీరు వేములవాడ లోని గుర్రంవాని పల్లి 120 ఎంఎల్ డి, గంభీరావు పేట మండలంలోని కోలమద్ది 7 ఎం.ఎల్.డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ల నుంచి 300 ఆవాసాలు ( 271 రూరల్, 29 అర్బన్) నీటి సరఫరా జరుగుతుందని అన్నారు.

వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడ త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. జిల్లా లోని 75 జనావాసాలలో కొన్ని ప్రాంతాలలో త్రాగు నీటి ఇబ్బందులు వచ్చే అవకాశం ఉన్నందున అక్కడ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు . మండలంలో సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రైవేట్ పంప్, బోరు బావులను హైరింగ్ కు తీసుకోవాలని అన్నారు. వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు వచ్చే ప్రాంతాలను గుర్తించి అక్కడ స్థానికంగా ఇతర నేటి సరఫరా సోర్స్ లను గుర్తించాలని అన్నారు. ప్రతి మండలంలో త్రాగునీటి సరఫరా ఏ ఆవాసాలకు ఇబ్బంది అవుతుంది వివరాలు తెలుసుకొని, అక్కడ వేరే మార్గాల ద్వారా త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో త్రాగునీటి సరఫరా లీకేజీ లను ఎప్పటికప్పుడు అరి కట్టేలా చర్యలు తీసుకోవాలని, నీటి వృధాను నివారించాలని అన్నారు.

సమస్యాత్మక ఆవాసాల పరిధిలో హ్యాండ్ పంపు, బోర్ బావులు వివరాలు సేకరించాలని అన్నారు. పబ్లిక్ వాటర్ సప్లై పరిధిలో మరమ్మత్తుకు గురైన పాత పంపుల మరమ్మత్తు చేపట్టాలని, వేములవాడ సిరిసిల్ల పట్టణాలలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో మిషన్ భగీరథ గ్రిడ్ నుంచి అవసరమైన నీరు రాని పక్షంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డి ఆర్ డి ఓ శేషాద్రి, మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా ఈ ఈ లు జానకి శేఖర్ రెడ్డి డి రాము ఏఈలు ఎంపీడీవోలు, మునిసిపల్ కమీషనర్లు సమ్మయ్య అన్వేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

ఏక సభ్య కమిషన్ నియమాకం, కమిషన్ పనిచేసిన విధానం, నివేదిక వంటి అంశాలన్నీ ముఖ్యమంత్రి గారు సభలో వివరించారు.

కమిషన్ 59 ఎస్సీ కులాలను 3 గ్రూపులుగా విభజించడం, సామాజిక, విద్య, ఆర్థిక పరంగా పూర్తిగా

వెనుకబడిన వర్గాలను గ్రూప్ 1 కింద 15 ఉపకులాలను పరిగణలోకి తీసుకుని వారికి 1 శాతం రిజర్వేషన్, మధ్యస్థంగా లబ్ధిపొందిన కులాలను గ్రూపు 2 కింద 18 ఉపకులాలను పరిగణలోకి తీసుకుని వారికి 9 శాతం రిజర్వేషన్, గణనీయంగా ప్రయోజనం పొందిన కులాలను గ్రూపు 3 కింద పరిగణిస్తూ వారికి 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని సిఫారసు చేసిన అంశాలను తెలియజేశారు. ఈ అంశంపై శాసనసభ చర్చలో పాల్గొన్న సభ్యులకు, పార్టీలకు ముఖ్యమంత్రి గారు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## చండీగఢ్‌లా హైదరాబాద్ అభివృద్ధి

- **మంత్రి శ్రీధర్ బాబు**

**బలగం టీవీ, హైదరాబాద్**

చండీగఢ్ మాదిరిగా హైదరాబాద్‌ను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. మంగళవారం శాసనమండలిలో ఫోర్త్ సిటీ ఏర్పాటు ప్రతిపాదనపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. శంషాబాద్ విమానాశ్రయం ఓఆర్ఆర్ (ఔటర్ రింగ్ రోడ్)ను కేంద్రంగా చేసుకుని పట్టణీకరణ వేగంగా జరుగుతోందనీ ఈ నేపథ్యంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ఫ్యూచర్ సిటీ పేరుతో ప్రత్యేక నగరాన్ని అన్ని హంగులతో నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు తెలిపారు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌కు దీటుగా ఈ ఫ్యూచర్ సిటీని ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు. ఈ ఫ్యూచర్ సిటీ పరిధి రంగారెడ్డి జిల్లాకు చెందిన 7 మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాల పరిధిలోని 770 చ.కి.మీల విస్తీర్ణంలో ఉంటుందని వెల్లడించారు. ఫ్యూచర్ సిటీని అన్ని సదుపాయాలతో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఫ్యూచర్ సిటీ తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు దన్నుగా నిలిచి, రాష్ట్రాభివృద్ధికి, పరిశ్రమల ఏర్పాటు, ఉద్యోగాల కల్పనకు తోడ్పడుతుందన్నారు. డెవలప్ మెంట్ అథారిటీ కావడంతో ఇందులో విలీనమయ్యే గ్రామాల ప్రజలు గ్రామీణ ఉపాధి హామీ నుంచి దూరం కారని వివరించారు. శంభీపూర్ రాజు మాట్లాడుతూ ఫోర్త్ సిటీ కాదు ఫోర్ బ్రదర్స్ సిటీ అనుకుంటున్నారని చేసిన వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు తగవంటూ హితవు పలికారు. దీనిపై రాజు మాట్లాడుతూ శాసనసభలో బట్టలూడదీస్తామంటూ ఇంతకంటే దారుణంగా సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలున్నాయన్నారు. అధికార పార్టీకి ఒక చట్టం, ప్రతిపక్షానికి ఇంకో చట్టం ఉన్నాయా? అని ప్రశ్నించారు. ఛైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జోక్యం చేసుకుని బయట మాట్లాడిన వ్యాఖ్యలను సభలో మాట్లాడొద్దని సూచించారు. పెద్దల సభ ఆదర్శంగా ఉంచాలని కోరారు.

## ఆర్ఆర్ఆర్‌ను నాలుగు సంవత్సరాలలో పూర్తి చేస్తాం

**బలగం టీవి, హైదరాబాద్**



కేంద్రం సహకారంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్)పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక అప్డేట్ ఇచ్చారు. శాసన మండలిలో మంత్రి మాట్లాడుతూ.. ఆర్ఆర్ఆర్‌కు సంబంధించి కేంద్ర మంత్రి గడ్కరీతో ఇప్పటికే పలుమార్లు చర్చలు జరిపానని ఆయన అన్నారు. రాబోయే రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని ఆయన వెల్లడించారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును రాబోయే మూడున్నర నుంచి నాలుగు సంవత్సరాలలో పూర్తి చేస్తామని అన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత హైదరాబాద్ రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని ఆయన అన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెంపును కేంద్రం ఆమోదించాలి...

**-చిత్తశుద్ధితో ముందుకు వెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు...**

**-బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు**



**బలగం టీవీ , సిరిసిల్ల**

విద్యా, ఉద్యోగ ,రాజకీయ రంగాలలో బీసీలకు 29 శాతం నుంచి 42% రిజర్వేషన్లు పెంచుతూ సోమవారం అసెంబ్లీలో ఆమోదం పొందిన బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టి ఆమోదం తెలుపాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు డిమాండ్ చేశారు. మంగళ వారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీసీ సంక్షేమ సంఘం మరియు బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం పొందడం పట్ల టపాసులు పేల్చి, సీట్లు పంపిణీ చేసుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్రలో భాగంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ వస్తే బీసీ కులగణన చేసి తీరుతామని హామీ ఇచ్చారని ఆ హామీని ఎన్నికల మేనిఫెస్టోలో కామారెడ్డి డిక్లరేషన్ పేరిట స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించారనీ అన్నారు.దానికి అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన అనంతరం కులగణన సర్వే పూర్తి చేసిందని ఇప్పుడు 29 శాతం నుంచి 42 శాతానికి బీసీ రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో బీసీ బిల్లును ఆమోదించడం చారిత్రాత్మకం అన్నారు. చిత్తశుద్ధితో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ శ్రీనివాస్ బీసీ సంక్షేమ సంఘం పక్షాన ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు మద్దతు పలికిన బిఆర్ఎస్ పార్టీకి ,బిజెపి పార్టీకి ,ఎంఐఎం పార్టీకి, సిపిఐ పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు, తెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బీసీ బిల్లు పెట్టి ఇక్కడ పని పూర్తి చేశారని ఇక మిగిలింది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పైనే ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రం కు చెందిన బిజెపి కేంద్ర మంత్రులు, ఎంపీలు, నాయకులు పీఎం నరేంద్ర మోడీని,బీజేపీ పార్టీని ఒప్పించి 42 శాతం రిజర్వేషన్లను సాధించేందుకు బాధ్యత తీసుకోవాలని అన్నారు.

రాజ్యాంగ సవరణ చేసి రాజ్యాంగంలోని ఆర్టికల్ 31 సి ప్రకారం రాష్ట్రపతి ఆమోదం పొంది పార్లమెంట్లో 2/3 మెజార్టీతో బిల్లు ఆమోదం పొంది చట్టం గా తయారై రాజ్యాంగంలోని షెడ్యూల్ 9 లో చేర్చితే అప్పుడు బీసీలకు రాజ్యాంగ రక్షణ ఏర్పడుతుందని అన్నారు.ఇంతవరకు బీసీ బిల్లు సవ్యంగా ముందుకు జరిగిందని,ఇక పూర్తిచేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వం, బిజెపి పైనే ఉన్నదని అన్నారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలోనే బీసీ బిల్లును పార్లమెంటులో ఆమోదింప చేయాలని, లేకపోతే ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని అన్నారు.42 శాతం రిజర్వేషన్ సాధించేవరకు ఊరుకునేది లేదని ఎంతవరకైనా తెగిస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బొప్ప దేవయ్య, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము ముదిరాజ్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ ,యాదవ సంఘం అధ్యక్షుడు జగ్గని మల్లేష్ యాదవ్ ,నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు సమ్మెట రవి ,విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఇల్లంతకుంట తిరుపతి, నాయకులు పంబాల దేవరాజు,తోట్ల రాములు, బోయిన శ్రీనివాస్ ,బచ్చు ప్రసాద్, కొండ విజయ్, సామల తిరుపతి, సత్యనారాయణ, బూరం ఆంజనేయులు, శ్రీధర్, శేఖర్, మల్లేశం ,గౌతం, రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు సమగ్ర సమాచారం ఇవ్వండి..

- **కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**బలగం టీవీ ,వేములవాడ**

ఎల్ఆర్ఎస్ 2020 దరఖాస్తుదారులకు సమగ్ర సమాచారం ఇవ్వాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ రూరల్ మండలం అగ్రహారం పరిధిలోని అజెన డెవలపర్స్ కు సంబంధించి శ్రీనివాస్ తన వెంచర్ లో మొత్తం 11 ఎకరాల 25 గంటల భూమి ఉండగా, దానిలో 117 ప్లాట్స్ చేసినట్లు, ఎకరం 06 గుంటలు పార్క్ కోసం వదిలినట్లు తదితర వివరాలతో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆ వెంచర్ ను కలెక్టర్, ఎల్ ఆర్ ఎస్ డిస్ట్రిక్ట్ చైర్మన్ సందీప్ కుమార్ ఝా, కమిటీ సభ్యులు వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, పీఆర్, ఆర్ అండ్ బీ ఈఈలు, నీటి పారుదల శాఖ ఈఈ, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఏడీ ఎస్ఎల్ఆర్ వెంకట్ రెడ్డి, డీపీఓ, డీటీసీపీఓ అన్సార్ ఉన్నారు. ఆ వెంచర్ ను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆయా శాఖల ఆద్వర్యంలో సమగ్ర సర్వే చేసి, పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఎల్పీఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలి : కలెక్టర్

**బలగం టీవీ ,సిరిసిల్ల:**

కుక్క కాటుకు గురై, గాయపడిన విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని చిన్నబోనాల సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని గొట్టేముక్కల సువర్ణ పై వీధి కుక్క దాడి చేసి గాయపరచగా,దీంతో విద్యాలయం సిబ్బంది వెంటనే అప్రమత్తమై ఆ విద్యార్థినిని సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థినిని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని, పూర్తిగా కోలుకున్న తర్వాత డిశ్చార్జ్ చేయాలని సూచించారు. విద్యార్థినికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని ఆమె తల్లితండ్రులకు కలెక్టర్ భరోసా ఇచ్చారు. అనంతరం ఆసుపత్రిలోని వార్డులను, బ్లడ్ బ్యాంక్ ను కలెక్టర్ పరిశీలించారు. వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న పేషెంట్లతో మాట్లాడి, వైద్య సేవల తీరుపై వారి అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించడంలో అలసత్వం ప్రదర్శించకుండా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.



## యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న మిస్ యూనివర్స్

**బలగం టీవీ , యాదగిరిగుట్ట**

మిస్ యూనివర్స్ విక్టోరియా హెల్విగ్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. అర్చకులు ఆమెకు ఆశీర్వచనం అందించారు. యాదగిరిగుట్ట ఆలయ ఈవో భాస్కర్ రావు ఆమెకు సంబంధించిన దర్శనం ఏర్పాట్లను పర్యవేక్షించారు. దర్శనం అనంతరం ఆమెకు శ్రీవారి ఫొటో, ప్రసాదాన్ని అందించారు.

యాదగిరిగుట్ట ఆలయ విశిష్ఠతను, ఆలయ సంప్రదాయం సహా పలు వివరాలను విక్టోరియా అడిగి తెలుసుకున్నారు. ఈవో భాస్కర్ రావు ఆలయ విశిష్ఠతను మిస్ యూనివర్స్‌కు వివరించారు. అఖండ దీపారాధన చేసిన విక్టోరియా హెల్విగ్, ఆ తర్వాత మాట్లాడుతూ, ఆలయ సందర్శన అనిర్వచనీయమని పేర్కొన్నారు.

## కేసుల దర్యాప్తులో అలసత్వం వద్దు..



**-ఎస్పీ మహేష్ బి గితే**

**బలగం టీవీ ,తంగళ్లపల్లి**

నమోదు అయిన కేసుల దర్యాప్తు విషయం లో అధికారులు అలసత్వం వహించవద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉంటు ప్రజ సమస్యలను తీర్చాలని ఎస్పీ మహేష్ బి గితే అన్నారు.మంగళవారం తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ ని ఎస్పీ మహేష్ బి గితే సందర్శించి స్టేషన్ పరిసరాలు,స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో స్వాదీనం చేసుకున్న వాహనాల వివరాలు,స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న,నమోదైన కేసుల వివారలు, స్టేషన్ రికార్డ్ లు పరిశీలించినారు.ఈసందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూనూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లు పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు.

పోలీస్ స్టేషన్లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకొని,బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.

విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు,విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు చట్టాల మీద, డయల్100,షీ టీమ్స్, సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని అన్నారు.

పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు



## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**బలగం టీవీ , బోయినిపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం దేశంలోనే మొదటిసారిగా కుల ఘనన నిర్వహించి, అసెంబ్లీలో 42 శాతానికి పెంచుతూ బిసి రిజర్వేషన్లు బిల్లును ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు చొప్పదండి శాసనసభ్యులు శ్రీ మేడిపల్లి సత్యం చిత్రపటానికి బోయినిపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి, టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మార్కెట్ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ ప్రారంభోత్సవానికి సెలబ్రిటీలు..



**బలగం టీవీ, హైదరాబాద్**

ఐపీఎల్ మార్చి 22 నుండి ప్రారంభం కానుందనే విషయం తెలిసిందే.కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా డిపెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు తలపడనుంది. అయితే ఈ మ్యాచ్ ప్రారంభానికి ముందు, ప్రతి సంవత్సరం లాగే, ఈ సంవత్సరం కూడా, ఐపీఎల్ నిర్వాహకులు ప్రారంభ వేడుకను నిర్వహించాలని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈవెంట్‌కు భారీగా సినీ తారలు తరలి రానున్నారు.

శనివారం (మార్చి 22వ తేదీ) రోజున కోల్‌కతా నైట్ రైడర్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరిగే ఆరంభ మ్యాచ్ కోసం ఈడెన్‌ను చూడముచ్చటగా ముస్తాబు చేశారు. ఆరంభ వేడుకలో బాలీవుడ్ తారలు తళుక్కున మెరువనున్నారు. ఈ వేడుకలో స్త్రీ 2 ఫేమ్ బాలీవుడ్ నటి శ్రద్ధా కపూర్, వరుణ్ ధావన్, సింగర్ అర్జిత్ సింగ్ ప్రత్యేక ఆకర్షణగా మారనున్నారు. వీరి చేసే స్పెషల్ షో ద్వారా ప్రేక్షకులను ఉత్సాహపరచనున్నారు. బాలీవుడ్ పాటలను అర్జిత్ సింగ్ ఆలపిస్తూ లైవ్ ఈవెంట్‌ను కొనసాగించనున్నారని తెలిసింది.

ఇక మ్యాచ్ కోసం భారీగా సెక్యూరిటీని ఏర్పాటు చేస్తున్నారు. వీఐపీలు, సినీ తారలు, క్రికెటర్లు భారీగా తరలి వచ్చే అవకాశం ఉండటంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారని తెలిసింది. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు ఆరంభ మ్యాచ్‌ను సొంత గ్రౌండ్‌లో ఆడుతుండటంతో ఆ జట్టు యజమానులు షారుక్ ఖాన్, జూహీ చావ్లా కుటుంబ సభ్యులందరూ హాజరయ్యే అవకాశం ఉంది. అలాగే షారుక్, జూహీ స్నేహితులు కూడా ఈ వేడుకలో భాగమవుతారని తెలిసింది. ఆరంభ మ్యాచ్ కోసం లక్షమంది ప్రేక్షకులు వస్తారని అంచనా వేస్తున్నారు.

# టుక్‌టుక్ ప్రీ రిలీజ్ వేడుక



**బలగం టీవీ, హైదరాబాద్**

ఫాంటసీ, మ్యాజికల్ అంశాలతో ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో, ఫ్రెష్ కంటెంట్‌తో రాబోతున్న చిత్రం 'టుక్ టుక్' . హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు, సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి సి.సుప్రీత్ కృష్ణ దర్శకుడు. చిత్రవాహిని మరియు ఆర్.వై.జీ సినిమాస్ పతాకంపై రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీవరుణ్, శ్రీరాముల రెడ్డిలు ఈ చిత్రాన్ని నిర్మించారు. మార్చి 21న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతుంది. కాగా ఈ చిత్రం ప్రీ రిలీజ్ వేడుక సోమవారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ వేడుకలో నటుడు నిహాల్ కోదాటి మాట్లాడుతూ.. దర్శకుడు సుప్రీత్‌కు ఈ సినిమా చాలా ప్రత్యేకం. ఈ సినిమా ఆడియన్స్‌కు తప్పకుండా నచ్చుతుందనే నమ్మకం ఉంది. ఓ మంచి సినిమా చేశామనే సంతృప్తినిచ్చింది. సినిమా చూస్తున్నంత సేపు అందరూ ఎంతో ఎంజాయ్ చేస్తారు. ముఖ్యంగా వినోదం అందరికి నచ్చుతుంది. సాంకేతికంగా కూడా చాలా అత్యున్నతంగా ఉన్న సినిమా ఇది. అందరూ థియేటర్‌లో సినిమా చూడాలని కోరుకుంటున్నాను. చిన్న సినిమాకు అందరి సపోర్ట్ రావాలి. ఇలాంటి సినిమాలు విజయం సాధిస్తే ఇలాంటి కాన్సెప్ట్ ఓరియెంటెడ్

**● మార్చి 21న విడుదల**

సినిమాలు చాలా వస్తాయి' అన్నారు.

దర్శకుడు సుప్రీత్ సి. కృష్ణ మాట్లాడుతూ.. టీజర్‌కు, ట్రైలర్‌కు, ఏఐ పాటకు వస్తున్న స్పందన చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉంది. మార్చి 21న అందరూ ఓ కొత్త తెలుగు సినిమా చూడబోతున్నారు. ఓ కమర్షియల్ ప్యాకేజీలో ఇలాంటి సినిమా చేయడం గొప్పగా అనిపించింది. టుక్ టుక్ ఐడియా రాగానే అందరికి ఈ కాన్సెప్ట్‌ను ఫ్రాంఛైజీగా, యూనివర్స్‌గా బిల్డ్ చేయాలని ఉంది. ఒక వెహికల్‌లో ఓ సోల్, ఆ వెహికల్‌కు ఓ బ్యాక్‌స్టోరీ ఈ కాన్సెప్ట్‌ను రకరకాలుగా చేయాలని ఉంది. తప్పకుండా ఈ చిత్రం అందరికి నచ్చుతుందని అనుకుంటున్నాను. రోషన్ నటించిన 'కోర్ట్' మంచి విజయం సాధించింది. ఈ సినిమాలో కూడా రోషన్ ఓ మంచి పాత్రను చేశాడు. తప్పకుండా కోర్టు సక్సెస్ మా సినిమాపై కూడా రిఫ్లెక్ట్ అవుతుంది ' అన్నారు.

నిర్మాతల్లో ఒకరైన రాహుల్ రెడ్డి మాట్లాడుతూ.. ఫాంటసీ థ్రిల్లింగ్ అంశాలతో తెరకెక్కిన ఈ చిత్రం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని కలిగిస్తుందన్నారు. ఈ వేడుకలో వాణిశాలిని, మధు, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# విష్ణుప్రియ, టేస్టీ తేజలకు నోటీసులు





**బలగం టీవీ, హైదరాబాద్**

బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన ప్రముఖులకు హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఇప్పటికే బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన 11 మంది ప్రముఖులపై హైదరాబాద్ పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేసన సంగతి తెలిసిందే. తాజాగా తదుపరి చర్యల్లో భాగంగా బిగ్ బాస్ కంటెస్టెంట్‌లు విష్ణుప్రియ, టేస్టీతేజకు మంగళవారం పోలీసులు నోటీసులు పంపారు. సాయంత్రం విచారణకు హాజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు. అయితే వారు విచారణకు హాజరుకాకపోవడం గమనార్హం. అయితే విష్ణుప్రియ, టేస్టీతేజ తరఫున మరో బిగ్ బాస్ కంటెస్టెంట్ శేఖర్ భాషా రంగంలోకి దిగాడు. వీరిద్దరి తరఫున పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కు వెళ్లాడు.

అనంతరం విలేకరులతో మాట్లాడారు. విష్ణుప్రియ, టేస్టీ తేజ తరఫున పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్‌ను కలిశానని తెలిపారు. వారు విచారణకు హాజరు కావడానికి సమయం కావాలని వాళ్ల తరఫున కోరినట్టు చెప్పారు. మూడు రోజుల పాటు పంజాగుట్ట పోలీసులు సమయం ఇచ్చారన్నారు. అను కున్న సమయంలో వారు హాజరై పోలీసులకు సహకరిస్తారని వివరించారు. బెట్టింగ్ యాప్స్ పర్యావసనాలు తెలియకుండా వాళ్లు ప్రమోషన్స్ చేశారని, అవి గత సంవత్సరం కాలం క్రితం చేసిన ప్రమోషన్లేనని తెలిపారు. బెట్టింగ్ యాప్‌లను తెలిసి ప్రమోట్ చేసినా, తెలియక ప్రమోట్ చేసినా తప్పేనని పేర్కొన్నాడు. ఇదే అంశం గురించి తమ బిగ్ బాస్ గ్రూప్‌లో కూడా చాలా పెద్ద చర్చ జరిగిందని చెప్పుకొచ్చాడు. ఇకపై తమ బిగ్ బాస్ ఫ్యామిలీలో ఎవరూ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ చేయరని తెలిపారు. ఇదిలా ఉండగా నటి మంచు లక్ష్మి కూడా ఇంతకుముందు బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినట్టు సామాజిక మాధ్యమాల్లో వీడియోలు చెక్కర్లు కొడుతున్నాయి. దాంతో ఆమెపై కూడా పోలీసులు కేసు నమోదు చేసే అవకాశం ఉంది


# పాకిస్థాన్ క్రికెటర్‌కు మ్యాచ్ ఫీజులో 50 శాతం జరిమానా



**బలగం టీవీ, హైదరాబాద్**

పాకిస్థాన్ ఆల్‌రౌండర్ ఖుష్‌దిల్ షాకు .. మ్యాచ్ ఫీజులో 50 శాతం ఫైన్ పడింది. న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టీ20లో ప్రవర్తనా నియమావళి లెవల్ 2 ను ఉల్లంఘించినట్లు ఐసీసీ పేర్కొన్నది. మైదానంలో అనుచిత రీతిలో మరో ప్లేయర్‌ను ఢీకొట్టడం వల్ల మ్యాచ్ ఫీజులో కోత విధిస్తున్నట్లు ఐసీసీ తెలిపింది. దీనిపై ప్రకటన రిలీజ్ చేసింది. ఖుష్‌దిల్‌కు క్రమశిక్షణా రికార్డులో మూడు డీమెరిట్ పాయింట్లు కూడా జతకూడాయి. గడిచిన 24 నెలల కాలంలో ఇదే తొలి తప్పుగా చిత్రీకరించారు. ఇన్నింగ్స్ 8వ ఓవర్‌లో.. కివీస్ బౌలర్ జకరీ ఫోక్స్‌ను బ్యాటర్ ఖుష్‌దిల్ ఢీకొట్టాడు. వికెట్ల మధ్య పరుగు తీస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. తప్పును అంగీకరిస్తున్నట్లు ఖుల్‌దిల్ చెప్పాడు. ఐసీసీ విధించిన జరిమానాను ఆమోదించాడు. లెవల్ 2 ఉల్లంఘన ప్రకారం.. ఆటగాళ్లకు 50 నుంచి 100 శాతం వరకు మ్యాచ్ ఫీజులో కోత విధిస్తారు. లేదంటే రెండు సస్పెన్షన్ పాయింట్లు జోడిస్తారు. ఒకవేళ 24 నెలల్లో డీమెరిట్ పాయింట్లు నాలుగుకు చేరితే, అప్పుడు ఆ క్రికెటర్‌ను బ్యాన్ చేస్తారు. రెండు సస్పెన్షన్ పాయింట్లు ఉంటే ఒక టెస్టు లేదా రెండు వన్డేలు, లేదా రెండు టీ20ల నుంచి నిషేధం విధిస్తారు.

# ఎండ దెబ్బతో పాకిస్థాన్ క్రికెటర్ మృతి



**బలగం టీవీ, హైదరాబాద్**

ఎండ దెబ్బతో పాకిస్థాన్ సంతతికి చెందిన జునైల్ జఫార్ ఖాన్ అనే క్లబ్ లెవెల్ క్రికెటర్ మృతి చెందాడు. ఆస్ట్రేలియాలో స్థిరపడ్డ 40 ఏళ్ల జునైల్ జఫార్ ఖాన్.. గత శనివారం అడిలైడ్‌లోని కాంకోర్డియా కాలేజీ వేదికగా ప్రిన్స్ ఆల్ఫ్రెడ్ ఓల్డ్ కాలేజియన్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ఓల్డ్ కాంకోర్డియన్స్ క్రికెట్ క్లబ్ తరపున బరిలోకి దిగాడు. తీవ్ర ఎండలో 40 ఓవర్ల పాటు ఫీల్డింగ్ చేసిన అతను బ్యాటింగ్ చేస్తూ 7 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఒక్కసారిగా కుప్పకూలాడు. అతన్ని హుటాహుటినా ఆసుపత్రికి తరలించినా ఉపయోగం లేకుండా పోయింది. 40 డిగ్రీల సెల్సియస్ వేడిలో ఈ మ్యాచ్ జరిగిందని తెలిసింది. అడిలైడ్ టర్ఫ్ క్రికెట్ అసోసియేషన్ నిబంధనల ప్రకారం.. ఉష్ణోగ్రత 42 డిగ్రీల సెల్సియస్ ధాటితే మ్యాచ్‌లను రద్దు చేస్తారు. ఐటీ ఉద్యోగం చేయడానికి జునైల్ జఫార్ ఖాన్ 2013లో పాకిస్థాన్ నుంచి అడిలైడ్‌కు వచ్చినట్లు తెలుస్తోంది.



# 'యానిమల్' అవతారంలో ధోనీ

**బలగం టీవీ, హైదరాబాద్**

యానిమల్ అవతారమెత్తాడు ధోనీ. సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగాతో కలిసి ఓ యాడ్ షూట్ చేశాడు. ఇందులో అచ్చం రణ్‌బీర్ కపూర్ తరహాలో స్టైల్, గెటప్‌లో సూపర్ గా కనిపించి ఆకట్టుకున్నాడు మహీ. ఈ వీడియో కోసం.. యానిమల్ సినిమాలోని మూడు సన్నివేశాలను ఉపయోగించారు. బ్లూ కలర్ కోట్ ధరించి, బ్లాక్ కలర్ కారులో నుంచి సీరియస్ గా దిగే హీరో సీన్, సినిమా ఎంట్రీ సీన్ లో హీరోయిన్ ఇంటికి సైకిల్ మీద వెళ్లే సన్నివేశం, అలాగే క్లైమాక్స్ లో హీరో చేతితో సైగ చేసే సీన్ లో ధోనీ నటించారు. ఓ ఎలక్ట్రిక్ సైకిల్ ప్రమోషన్ కోసం చేసిన యాడ్ ఇది. దీనికి సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహించారు. అయితే దీన్ని ఫన్నీ మోడ్‌లో చిత్రీకరించి నవ్వులు పూయించారు. ఈ వీడియోలో సందీప్ వంగా కూడా కనిపించడం విశేషం. తాజాగా ఈ యాడ్ ను విడుదల చేయగా.. క్రికెట్ ఫ్యాన్స్ ను ఇది తెగ ఆకట్టుకుంటోంది.

# చంద్రబాబుకు నటి జెత్వానీ వినతి

**బలగం టీవీ, హైదరాబాద్**

వైసీపీ ప్రభుత్వ హయాంలో తనపై తప్పుడు కేసులు నమోదు చేశారని... ఆ కేసుల నుంచి తనకు విముక్తి కల్పించాలని ఏపీ ప్రభుత్వాన్ని ముంబై నటి జెత్వానీ కోరారు. అప్పటి పోలీసు అధికారులు స్వాధీనం చేసుకున్న 10 సెల్ ఫోన్లను ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. తప్పుడు కేసుల కారణంగా తన కుటుంబ సభ్యులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని.... ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర హోం మంత్రి అనిత తనకు న్యాయం చేయాలని కోరారు. ఢిల్లీ కోర్టు ఇచ్చిన ఆర్డర్ తో సజ్జన్ జిందాల్, కుక్కల విద్యాసాగర్ తనను వేధిస్తున్నారని ఆరోపించారు. కేసు విచారణను సీఐడీకి అప్పగించినా ఇంతవరకు ఎలాంటి పురోగతి లేదని జెత్వానీ చెప్పారు. ఇప్పటి వరకు ఫోరెన్సిక్ నివేదిక రాలేదని, తనను వేధించిన వారిపై చర్యలు తీసుకోలేదని అన్నారు.